తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
22 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# ఇస్లామీయ ధార్మిక, ఆధ్యాత్మిక రంగంలో జర్నలిస్ట్ ఎండి రఫీ సేవలు అభినందనీయం

### జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్ డిసెంబర్ 21,( జనంసాక్షి) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, శనివారం నగరంలోని హుస్సేనీపురాలోని మదర్సా ఇస్లాహిల్ బనాత్ లో మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయా ధార్మిక పండితుడు, మౌలాన, ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మోహియోద్దీన్, కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్నలిజం రంగంలో మాత్రమే కాకుండా ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో ఉపాధ్యక్షుడు అహ్మద్ హిఫ్జి, ప్రధాన కార్యదర్శి కలీమ్ షరీఫ్, సభ్యులు అబ్దుల్ రాఫె, హాఫీజ్ అబ్దుల్ హమీద్, ఆమెర్ షూజ మస్జిద్ ఇమాం ముఫ్తి ముసేబ్ తదితరులు ఉన్నారు.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాయికల్ డిసెంబర్ 21(జనం సాక్షి ): 33/11%ఎం% సబ్‌స్టేషన్ వీరాపూర్ లో నిర్వహణ పనుల కారణంగా, తేదీ 22 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా పొందుతున్న గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా, ఉప్పుమడుగు ప్రధాన రహదారిలో పెండింగ్‌లో ఉన్న 33%ఎం% లైన్ నిర్మాణ పనుల కారణంగా,తేదీ22 ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉప్పుమడుగు గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది.అందరు సహకరించాలని సింధూర్ శర్మ ఏ డి ఈ (ఆపరేషన్) జగిత్యాల రూలర్ కోరారు.

# సింగరేణికి రావలసిన రూ.33వేల కోట్ల బకాయిలు ఇప్పించండి..

- కొత్త మైన్స్ వస్తేనే సింగరేణికి మనుగడ..
- ఎంఎండిఆర్ చట్టం వల్ల కొత్త మైన్స్ రావడం లేదు..
- ఏఐటియుసి ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు చేస్తాం..
- జీడీకే.11వ గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్‌లో నాయకులు..




గోదావరిఖని, జనంసాక్షి: రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి కి రావలసిన 33వేల కోట్ల రూపాయల బకాయిలు ఇప్పించాలని గుర్తింపు సంఘం పై విమర్శలు చేయడం కాదని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసికి సూచించారు.గత పది సంవత్సరాలుగా ఐఎన్టీయుసి యూనియన్ సింగరేణిలో ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు, రాష్ట్రంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో సిపిఐ, ఏఐటియుసి మద్దతు తో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అండ చూసుకుని నేడు సింగరేణి లో కార్మికులను మభ్యపెడుతూ గుర్తింపు సంఘం ఏఐటియుసి పై విమర్శలు చేయడం మానుకోవాలని వారు పేర్కొన్నారు. సింగరేణిలో గత పది సంవత్సరాలుగా అధికారం ఉన్నా, లేకున్నా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐటియుసి యూనియన్ దని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి అధికారంలో ఉన్నా, లేకున్నా కొన్ని యూనియన్ లు పనికి రాని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతూ కార్మికులకు ద్రోహం చేస్తున్నారని వారు ఆరోపించారు. అదే విధంగా సింగరేణి లో గనులు మూతపడుతున్నాయని, కొత్త గనులు రావాల్సి ఉందని, ఎంఎండిఆర్ చట్టం వల్ల సింగరేణికి కొత్త గనులు రావడం లేదని, యాజమాన్యం పాత గనులు మూసివేసి ఓపెన్ కాస్ట్ లుగా మారుస్తున్నారని వారు తెలిపారు. దీని వల్ల సింగరేణి మనుగడ కొనసాగడం కష్టమని, కొత్త గనుల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, వీటి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఏఐటియుసి ఒత్తిడి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం పై ఒత్తిడి పెంచేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో హక్కులు సాధించాలన్న, పోరాటాలు చేయాలన్న ఏఐటియుసికే సాధ్యమని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సింగరేణి లో ఏఐటియుసి కి గుర్తింపు ఉన్నా, లేకున్నా కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం, సంస్థ అభివృద్ధికి కోసం అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్దమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశల నరేశ్, మానాల శ్రీనివాస్, చెప్యాల భాస్కర్, గడ్డం బాలు, తాళ్ పెల్లి శ్రీనివాస్, జంజర్ల కళ్యాణ్, గోసుకుల శ్రీనివాస్, మందల కిరణ్, సాయి క్రిష్ణ రెడ్డి,ముడుసు రమేశ్, ఎం.డి.రియాజ్, మండల సత్యనారాయణ, ఆకుల సురేష్, దుర్గం తిరుపతి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై పోరాటం చేస్తున్న సీఐటీయూ..

**- సంఘంతో మేము సైతం అంటున్న కార్మికులు..**
**- ఐక్య నినాదాలతో హోరెత్తిన 'గోడ' పోస్టర్ ఆవిష్కరణ..**

గోదావరిఖని, జనంసాక్షి:

సింగరేణి జీడికే-2ఏ గని ఆవరణలో ఉదయం ఏడు గంటలకు పిట్ కార్యదర్శి వంగల శివరాం రెడ్డి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు చర్చించాలని కార్మికుల చిరకాలకోరిక సొంతింటి పథకాన్ని అమలు చేయాలని,అలాగే ఆలవెనుసులపై ఇన్‌కంటాక్స్, మారుపేర్ల సమస్య, పెండింగ్ విజిలెన్స్ కేసులను పరిష్కరించి డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.అటు అసెంబ్లీ ఎన్నికలు సింగరేణి ఎన్నికలు జరిగి సంవత్సరమైనా ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కానందునే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ దశలవారి ఆందోళన పోరాటాలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ పోరాటంలో యూనియన్లకు అతీతంగా కార్మికులు ఐక్యంగా కలిసి వస్తున్నారని, అందుకు నిదర్శనం జీడికే-2ఏ ఇంక్లయిన్‌లో జరిగిన గేటు మీటింగ్‌లో కార్మికులంతా ఐక్యంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ సమస్యలను ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీలో కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా సింగరేణిలోని గుర్తింపు ప్రాతినిధ్య..సంఘాలు ఈ పోరాటంలో కలిసిరావాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 బ్రాంచి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరిరావు, బూర్గుల రాములు, పెండం సమ్మయ్య, పిట్ కార్యదర్శి వంగల శివరాం రెడ్డి, దుర్గాప్రసాద్, సమ్మయ్య, సుభాష్, తుమ్మ లక్ష్మణ్, శివరామ కృష్ణ, తిరుపతి రెడ్డి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన బిజెపి పార్టీ క్షమాపణ చెప్పాలి..

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి నర్సయ్య



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 21, (జనంసాక్షి): భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన బిజెపి పార్టీ క్షమాపణ చెప్పాలని శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య డిమాండ్ చేశారు. దేశానికి సంబంధించిన చట్ట సవరణలు చేసే పార్లమెంటులోనే హోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడడం సరికాదన్నారు. రాహుల్ గాంధీని పార్లమెంట్‌లోకి రాన్వికుండా, గుండాయిజం చెలాయించి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కాలుకు గాయం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వ్యాపారవేత్త అదానికి లాభాలు చేకూరుస్తూ దేశాన్ని నష్టం చేయడానికి కుట్ర పన్నిందన్నారు. బిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని బడా వ్యాపారుల చేతిలో ప్రధానమంత్రి మోదీ పెట్టడం అవివేకమైన చర్యగా భావించామన్నారు. దేశంలోని పౌరులు భారతీయ జనతా పార్టీని నిశితంగా పరిశీలించాలని మళ్లీ మతకల్లోలలు సృష్టించాలని బిజెపి చూస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీ నడుస్తుందని దాని అగ్రనాయకత్వం సామాన్య ప్రజానీకానికి ఎంత ఇబ్బంది కలిగిన పట్టించుకోవడం లేదన్నారు. ఒకవైపు రాజ్యంగాన్ని రాసిన అంబేద్కర్‌ను అవమానిస్తూనే రాజ్యాంగాన్ని కూడా మార్చాలని బిజెపి ఎత్తుగడలు వేస్తుందని నర్సయ్య ఆరోపించారు.



# అభివృద్ధి పేర చిరు వ్యాపారులు జీవితాలు రోడ్డున పడేసారు..

## - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

గోదావరిఖని, జనంసాక్షి:

అభివృద్ధి పేర చిరు వ్యాపారులు జీవితాలు రోడ్డున పడేసారని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక ఓల్డ్ అశోక్ టాకిస్, సమీపంలో కుల్చివేతకు గురైన చిరువ్యాపారుల యాజమానలకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులు చేసుకుని జీవనం సాగిస్తున్న వ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండం కుల్చడం దారుణం అన్నారు. సింగరేణి స్దలంను లీజు తీసుకుని కొంత ఓల్డ్ అశోక్ థియేటర్ నడించారన్నారు. ఎమ్మెల్యేగా మాక్కాన్ సింగ్ గెలిచిన తర్వాత ఓల్ ఆశోక్ దియేటర్ కుల్చివేశారన్నారు. లీజుదారుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అస్తులను కుల్చవేయడం ఎంటని ప్రశ్నించారు. ఈ స్దలంలో దుకాణాలు పెట్టుకుని జీవిస్తున్న వారి జీవనోపాధిని దెబ్బతీసారన్నారు. ఈ కార్యక్రమంలో మూల విజయరెడ్డి నూతి తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రిపబ్లిక్-డే పరేడ్‌కు రాహుల్..

గోదావరిఖని, జనంసాక్షి:

ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ మామిడి రాహుల్ ఎంపికయ్యాడు. రాహుల్ గతంలో ఏడు రోజులపాటు మహారాష్ట్రలో నిర్వహించిన నార్త్ జోన్ ప్రీ ఆర్డిసి కాంప్ కి వెళ్లివచ్చాడు. రిపబ్లిక్ డే పెరేడ్‌కు సంబంధించిన షెడ్యుల్ జనవరి నెల ఒకటవ తేది నుండి 31 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో రాహుల్ పాల్గొంటాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేది రిపబ్లిక్ డే పెరేడ్ ముగిసిన మరుసటి రోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారిక నివాసంలో నిర్వహించే 'ఎట్ హోం' కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కోసం ఏర్పాటు చేసే తేనేటి విందులో పాల్గొనే అరుదైన అవకాశం రాహుల్ దక్కించుకున్నాడని అయన పేర్కొన్నారు. రిపబ్లిక్-డే పెరేడ్‌కి సెలెక్ట్ అయిన మామిడి రాహుల్‌ను కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఏ.సాంబశివరావు, డాక్టర్ ఎం.నరేష్, డాక్టర్ కిరణ్మయి తెలిపారు. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ జి.సుబ్బారావు, ఎన్‌సిసి ఆఫీసర్ బి.తిరుపతి, సీనియర్ అధ్యాపకులు సవిత, డాక్టర్ శారద, డాక్టర్ రామకృష్ణ, బి.నరేష్ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఇతర ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాహుల్‌కు అభినందనలు తెలిపారు.



# ఆర్‌జీ-1 జీఎం ఆఫీస్ సమీపంలో..

## - డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ..

## - ఆవిష్కరించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్..

గోదావరిఖని, జనంసాక్షి:

గోదావరిఖని జిఎం ఆఫీస్ వద్ద భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఎస్సీ..ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ 1630/ 1982 సంఘం ఆవిర్భవించి 42 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్‌చందర్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ప్రపంచ మేధావి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు.



అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే మనకు కలిగిన హక్కులు అవకాశాలను అందరికీ అందేలా సహకరించాలని సూచించారు. కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడేది లేదని హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కమిషన్ యొక్క పరిధి హక్కుల గురించి వివరించారు. ఏరియా ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం డి లలిత్ కుమార్ తోపాటు అధికారులు, అసోసియేషన్ అధ్యక్షులు యాట ఓదెలు, చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, జనరల్ సెక్రెటరీ గంగారపు లింగమూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆరెపల్లి రామచందర్, నాయకులు బడికెల కృష్ణ, నాతరి రాయమల్లు, రమేష్, ప్రవీణ్ కుమార్, దేవయ్య, రాజశేఖర్, శంకర్, రాజలింగు, తిరుపతి, ఉమేందర్, రమేష్, ముడుసు రమేష్, కళ్యాణ్, అశోక్, కుమార్ రాజేందర్ పాల్గొన్నారు. అంతకుముందు ఎస్సీ ఎస్టీ ఆఫీస్ నుండి డప్పు చప్పుళ్ళు కోలాట బృందాల నృత్యాలు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు అధికారులు జిఎం ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

# టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షునిగా ఖలీద్ పాషా

జనం సాక్షి కథలాపూర్

కథలాపూర్ మండలంలో టిఎస్యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఖలీద్ పాషా ను నియమిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఖలీద్ పాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎందుకు నందుకు మండలం ఉపాధ్యాయులకు ఎల్లవేళలా , కష్టనష్టాలలో అందుబాటులో ఉంటానని తెలిపారు. అదేవిధంగా జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా రాజేష్, కోశాధికారి రమేష్, కార్యదర్శి చంద్రమౌళి, ఓటు కన్వీనర్ గా విజయ్, గా నియమింపబడ్డారు, జిల్లా ఎన్నికల పరిశీలకులు తులసి ఆగమయా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కమిటీకి సన్మానం



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 21, (జనంసాక్షి):

ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని నూతన గౌడ సంఘం కమిటీని శనివారం మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కొండ రమేష్ గౌడ్ సన్మానించారు. నూతన కమిటీలో అధ్యక్షునిగా కొండ స్వామి గౌడ్, ఉపాధ్యక్షుడుగా కొండ పెద్ద నర్సగౌడ్, ప్రధాన కార్యదర్శి పందిర్ల రవికాంత్‌గౌడ్, కోశాధికారి ఆకుల నాగభూషణం గౌడ్, సలహాదారులు పాముల లక్ష్మణ్‌గౌడ్, పందిర్ల గణపతి గౌడ్, తీగల చిన్న అంజాగౌడ్‌లను కొండ రమేష్ గౌడ్ అభినందించి శాలువాలతో సన్మానించారు. గౌడ సంఘంను అభివృద్ధి చేసే క్రమంలో నూతన కమిటీకి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు తీగల ప్రకాశ్ గౌడ్, కొండ దాసుగౌడ్, పాముల నాగరాజుగౌడ్, కొండ నారాయణగౌడ్, ఆకుల రమేష్ గౌడ్, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, రంగు నాగరాజుగౌడ్, కొండ వంశీగౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు

# కోనారావుపేట బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడి నియామకం



కోనరావుపేట(జనంసాక్షి):

కోనరావుపేట మండల జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కీసరి శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు మ్యాక పర్శరాములు ఉత్తర్వులను అందజేశారు. ఈసందర్భంగా కీసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలో బీసీ హక్కులు, అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

# సీఎం కప్‌లో బాలిక ఉత్తమ ప్రతిభ



కోనరావుపేట (జనంసాక్షి): కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల భూమలింగం కూతురు పూజిత సీఎం కప్‌లో భాగంగా కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సందర్భంగా ఎస్ఎంసీ డైరెక్టర్ వెంగల వెంకటేశ్వర్లు సన్మానించి స్పోర్ట్స్‌షూ కోసం రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

### రెండవ రోజు కొనసాగుతున్న ధర్మ సమాజ్ పార్టీ

# ఆమరణ నిరాహార దీక్షలు


## - ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని డిమాండ్



పెద్దపల్లి,డిసెంబర్ 21(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90% ఉన్న అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈబి సి వర్గాలకు ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం ముందు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అమర నిరాహార దీక్షకు పూనుకున్నారు. శనివారం ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని గత రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్లతోపాటు జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. స్పందన రాకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఐదు డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. 6 గ్యారంటీలు కాదని అట్టడుగు వర్గాలకు ఐదు డిమాండ్లైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పిస్తే కనీస అవసరాలు తీర్చిన ప్రభుత్వం అవుతుందన్నారు. ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించేంతవరకు సీఎం రేవంత్ రెడ్డి పై నిరంతర పోరాటాలు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ప్రజల చిరకాల కనీస అవసరాలు కూడా తీర్చలేని ప్రభుత్వాలు అధికారంలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజలు కట్టుకున్న పన్నుల రూపంలో ఉన్న బడ్జెట్టు కూడా వర్గాలకు కేటాయించకపోవడమేమిటి అని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం వ్యాపారంగా మారిందని సామాన్యులకు అది అందని ద్రాక్ష గానే మిగిలిందని పేర్కొన్నారు. ఉపాధి భూమి ఇల్లు లేక ఎంతోమంది నిరుపేదలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పార్టీగా ప్రకటనలు చేసే నాయకులు అమలులో సాధ్యం కావడంలేదని, ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు లేక మందులు లేక పరీక్ష నిర్వహించడానికి పరికరాలు లేక అట్టడుగు వర్గాలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే పరీక్షల పేరుతో వేలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తే పేద వర్గాలకు న్యాయం జరుగుతుందని, విద్య కూడా వ్యాపారంగా మారి ఎంతో మంది నిరుపేదలు చదువు పోలేక పోతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ పాఠశాలలుగా ఆస్పత్రులుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించి న్యాయమైన ఐదు డిమాండ్లు ఉచిత విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని లేనియెడల ఇంకా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని గణేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఏదుల్ల శంకరయ్య, శనిగరం కృష్ణ, క్యాదాశి రమేష్, జిల్లా కార్యదర్శి సుల్తానాబాద్ మండల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆవు నూరి సతీష్ కుమార్, సుల్తానాబాద్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ఆషాడం ముఖేష్, పెద్దపల్లి ధర్మ సమాజ్ పార్టీ ఇన్చార్జి మాతంగి రేవంత్, పెద్దపల్లి మున్సిపల్ ఇంచార్జి కుక్క అవినాష్, నాయకులు క్యాదాశి రాజు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుల్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ






సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనంసాక్షి) : నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పదవ వార్డుకు చెందిన పట్టణ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తొర్రి కొండ ప్రభాకర్ రమాదేవి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలాధార భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 200 మంది అయ్యప్ప మాల ధార భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ అబ్బు బుచ్చిరెడ్డి హాజరై అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తొర్రికొండ ప్రభాకర్ రమాదేవి మాట్లాడుతూ అయ్యప్ప దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలని అయ్యప్పను కోరారు. నీరుకుల్లా రోడ్డులో గల అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరి కొండ ప్రభాకర్ రమాదేవితో పాటు తొర్రి కొండ మంగ రాణి శివకుమార్, తొర్రి కొండ సౌమ్య సాయి కిరణ్, పెండోట సృజన పృథ్వీరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ అబ్బు బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆరేపల్లి రత్నం, మాటేటి శ్రీనివాస్ గురు స్వామి, మీసా సత్యనారాయణ, తొర్రి కొండ తిరుపతి, రాజు, అంతటి లక్ష్మణ్, తో పాటు అయ్యప్ప మాల ధార భక్తులు, మహిళలు పాల్గొన్నారు. ఈ నెల 23,24న అయ్యప్ప వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి. అంతటి అన్నయ్య గౌడ్. అబ్బు బుచ్చిరెడ్డి. ఈనెల 23, 24 తేదీలలో జరిగే అయ్యప్ప స్వామి వార్షికోత్సవాన్ని భక్తులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయ్యప్ప దేవాలయ చైర్మన్ అబ్బు బుచ్చిరెడ్డి, తొర్రి కొండ ప్రభాకర్, ఆరెపల్లి రత్నం కోరారు. శనివారం అయ్యప్ప నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప దయవల్ల నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని, వార్షికోత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు కోరారు.

## బాలురు 3 పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్,డిసెంబర్ 21 (జనంసాక్షి) : మండలంలోని దుబ్బపల్లి గ్రామ శివారు,మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 లో, శనివారం శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకులాల సమన్వయ అధికారి కె. సురేష్ అకాడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ మీరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజం చేసిన కృషిని కొనియాడుతూ విద్యార్థులు గణితం పై పట్టు సాధించాలని, భవిష్యత్తులో అన్ని పోటీ పరీక్షల్లో గణితమే ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రాజెక్టులను చూసి, విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల భయాన్ని విడిచిపెట్టాలని, గణితన్ని ఇష్టపడి చదువాలని, మన దైనందిన జీవితంలో గణితం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమం నిర్వహించిన గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, గణిత ఉపాధ్యాయులు వి. నవనీత్ రెడ్డి, గుర్రం శ్రీకాంత్, జె. నవతా రాణి, డిప్యూటీ వార్డెన్ ఉస్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్,డిసెంబర్ 21 (జనంసాక్షి) : టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్,అండర్- 11,13,15,17,19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

నాగిరెడ్డిపేట్,డిసెంబర్21 జనంసాక్షి
మండలంలోని తాండూర్ గ్రామ త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని కామారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేసి దేవాలయ ప్రాశస్తిని ఆలయ కమిటీ ద్వారా తెలుసుకున్నారు.పురాతన రాతికట్టడమైన త్రిలింగేశ్వర దేవాలయం ఈ ప్రాంతంలో ఉండడం అనేది విశేషమని, మంజీరానది తీరంలో వెలిసిన త్రిలింగేశ్వర దేవాలయానికి ఎంతో మహిమ ఉన్నదని తెలిపారు.అదేవిధంగా ఆలయంలోని సూర్యకాంతి అద్భుతాన్ని చూసిన దేశంలో చాలా తక్కువ దేవాలయాలలో మాత్రమే ఇలాంటి నిర్మాణశైలి ఉంటుందని,అది మన జిల్లాలో ఉండడం మనకు గర్వ కారణమని,దీన్ని దేశవ్యాప్తంగా తెలియజేయవలసిన బాధ్యత ఎంతో ఉందని,ఇంతటి పురాతన కట్టడాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా గ్రామీణ అధికారి సురేందర్ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.అన్ని హంగుల్లో అభివృద్ధి చేసినట్లయితే మంచి పర్యాటక కేంద్రంగా కూడా ఈ ప్రాంతాన్ని చేయవచ్చని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు,జిల్లా ఐకెపి డిపిఎం సుధాకర్, ఏపీవో సాయిలు,ఆలయ



కమిటీ సభ్యుల,పూజారి మల్లికార్జునప్ప తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మనగర్ పాఠశాలలో ఆహారోత్సవం

పిట్లం,డిసెంబర్21,(జనం సాక్షి):
విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ,ప్రభుత్వం ప్రతినెల తల్లిదండ్రుల ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 21వతేదీన తెలంగాణ ఆర దినోత్సవం జరిపించాలని మార్గదర్శకాలు ప్రభుత్వ విడుదల చేసింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన వంటకాలను, అవకాశం కల్పించడమే ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఉచ్ఛతర పాఠశాల తిమ్మానగర్ గ్రామంలో ఆహారోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.నారయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సాయిరెడ్డి,ఏ.ఏ.పి.ఎస్ చైర్ పర్సన్ లక్ష్మి,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు రవికుమార్, లక్ష్మి,గిరిజ,నవనీత,విజయలక్ష్మి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి విద్యానికేతన్ లోమ్యాథ్స్ ఎక్స్ పో

పెద్దపల్లి,డిసెంబర్ 21(జనంసాక్షి) :
ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ , కరెస్పాండెంట్ రజనీ దేవి లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 200 కు పైగా గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆసక్తికర పజిల్స్, ఆటలు ఆడి పిల్లలను అనందపరిచారు. ఈ ఎగ్జిబిషన్ లో ట్రిగొనమెట్రీ పార్క్, జామెట్రీ పార్క్, కాసినో గేమ్, పైథాగరస్ సిద్ధాంతం నమూనా, పలు జ్యామితీయ, ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మన అందరికీ గర్వకారణం అనీ, ఆయన ప్రతిపాదించిన పలు సిద్ధాంతాలు నేటికీ కూడా గణిత శాస్త్రవేత్తలు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారని, ఆయన గణిత శాస్త్రమునకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రాయల్ ఫెలోషిప్ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం చాలా చక్కనైన గణిత నమూనాలను రూపొందించి, వాటిని వివరించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఈ గణిత ఎగ్జిబిషన్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజియుద్దీన్, రాజ్ కుమార్, నవ్య, సుష్మలత లను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చొని నెంబర్ ని ఫామ్ చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి మున్సిపల్ నూతన భూత్ అధ్యక్షుల నియామకం

సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనం సాక్షి):
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 17 బూత్ అధ్యక్షుల నియామకానికి, పార్టీ బలోపేతంలో భాగంగా శనివారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నేత సిలారపు పర్వతాలు యాదవ్ తో పాటు పెద్దపల్లి జిల్లా ప్రముక్ ఆరు ముళ్ళ పోషం అసెంబ్లీ ప్రముఖ పోల్సాని సంపత్ రావు హాజరై నూతన బూత్ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు 202 బూత్ అధ్యక్షులుగా దేశెట్టి సాయికుమార్ ను నియమించారు. అన్ని బూతుల అధ్యక్షులను నియామకం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వనజా, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ, బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, గజ బింకర్ పవన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

రామడుగు(జనంసాక్షి):
రామడుగు మండల కేంద్రంలోని 'విన్నర్స్' పాఠశాలలో శనివారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్రంపై అవగాహన కల్పించారు ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంపై భయం వీడి ఏకాగ్రతతో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రాజెక్టు వర్కును పరిశీలించి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ విన్నర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జెట్‌పల్లి అనిల్ తల్లిదండ్రులు సభ్యులు పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



పిట్లం,డిసెంబర్22,(జనం సాక్షి)
పదోన్నతిపై వెళ్తున్న ప్రభుత్వ డి.ఎన్.టి ప్రాథమిక పాఠశాల గౌరారం తాండలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న జే.ప్రతాప్ సింగ్, ఉపాధ్యాయుడు మొహమ్మద్ గౌస్‌లను శనివారం ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ వారిసేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దరాంపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే.రమేష్, జి.టి.ఏ జిల్లా అధ్యక్షుడు బాల్రాజ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజాంసాగర్ మండల అధ్యక్షుడు దేవీసింగ్ ఉపాధ్యాయులు సుంక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఇన్నారెడ్డి

పెద్దపల్లి,డిసెంబర్ 21(జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి హన్మకొండ లోని ఏకశిలా పార్కు వద్ద ఏదయితే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందో ఈ హామీని అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత 12 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. అందులో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు శనివారం సంఘీభావం ప్రకటించిన వారిలో ఎమ్మెల్సీ అభ్యర్థి పిఆర్టి యు మంచిర్యాల్ జిల్లా మాజీ అధ్యక్షులు.ఇన్నారెడ్డి.పోలు సత్యనారాయణ,ఎమ్మెల్సీ అభ్యర్థి. తెలంగాణ రాష్ట్ర పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెపల్లి అశోక్,జిల్లా కార్యదర్శి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి.పెద్దపల్లి జెఎసి అధ్యక్షులు తిప్పని తిరుపతి,తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులు కుంబాల సుధాకర్,వెంకటేశం,కేజిబివి రాష్ట్ర నాయకులు పుల్లూరు సంధ్యారాణి,రాజకుమార్ బట్టు కుమారస్వామి,జిల్లా నాయకులు ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్ ఐఇఆర్పి పిటిఐలు కస్తూరిబా బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్లు స్వప్న,జిల్లా డీఈఓ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది,సిఆర్టి,పిజి సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,ఏఎన్ఎం పిఈటి అకౌంటెంట్ నాన్ టీచింగ్ సిబ్బంది యు ఆర్ఎస్ సిఆర్టి లు,పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్షకు పలువురి మద్దతు

పెద్దపల్లి,డిసెంబర్ 21(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు పలువురు సంఘీభావ తెలిపారు. మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు పందిళ్ళ శంకర్ తో పాటు కాటుకు ప్రవీణ్ తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.





# అనుమతులు లేని పాఠశాలపై ఫిర్యాదు

**ఏబీవీపీ హిందూ సంఘాలు ఆందోళన చేయడంతో పాఠశాలకు చేరుకున్న ఎం ఈ ఓ రాజి రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది**



ముస్తాబాద్ డిసెంబర్ 21( జనంసాక్షి) ముస్తాబాద్ నవజ్యోతి పాఠశాలలో నిన్నటి రోజు మత ప్రచారం చేస్తూ పాస్టర్ లతో బైబిల్ బైబిల్ బోధనలు పాఠశాలలో చేశారు. అదే విధంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా హాస్టల్ నడిపిస్తున్నారు. పాఠశాల బిల్డింగ్ కు ఎలాంటి పర్మిషన్ లేకుండా ఫైర్ సర్టిఫికెట్ లేకుండా భవనం పూర్తి కాకుండా నడుస్తుంది పాఠశాల లోపల యాజమాన్యం నివాసంగా ఉంటున్నారు. పాఠశాల పక్కకు కెనాల్ ఉండడం వల్ల బస్సు ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది గతం లో కూడా జిల్లాలో ఇలాంటి ఘటన లు జరిగాయి. జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ లోపేల్లి రాజు రావు బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ హిందూ సంఘల నాయకులు మద్దికుంట రమేష్ బోల్గం పని కిషోర్ బండారి రాజేష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

జమ్మికుంట, డిసెంబర్ 21 (జనం సాక్షి):
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిత్యం నియోజకవర్గ నిత్యం ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తారని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషి చేస్తారని,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్సాని సత్యనారాయణరావు, ములుగు దిలీప్ ,వార్డు కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, జుగురు సదానందం, మాజీ ఫిషరీస్ కరీంనగర్ వైస్ చైర్మన్ ముద్రగడ నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాన్సువాడలో కార్గో కౌంటర్ ప్రారంభం అభివృద్ధి బాటలో ఆర్టీసీ

బాన్సువాడ డిసెంబర్ (జనంసాక్షి):
తెలంగాణా రాష్ట్ర ఆర్టీసీ కార్గో సేవా విభాగం ద్వార కామారెడ్డి జిల్లా బాన్సువాడ బస్టాండులో లాజిస్టిక్స్ (కార్గో) కౌంటర్ను శనివారం బాన్సువాడ డిపో మేనేజర్ సరిత దేవి మరియు నిజామాబాద్ రీజియన్ కార్గో ఏటీఎం బీ. పాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆర్టీసీ అభివృద్ధి బాటలో పయనిస్తోందని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్గో ఏటీఎం బీ.పాల్ మాట్లాడుతూ బాన్సువాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్గో ఇన్చార్జి ఇర్ఫాన్ , ఏజెంట్ బాలు పాల్గొన్నారు.కార్గో సంబంధించిన సమాచారం కొరకు బాన్సువాడ కౌంటర్ 9390567055బాన్సువాడ డీఎంఈ 9154298729 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక



జుక్కల్ డిసెంబర్ 21 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో శనివారం రోజున తెలంగాణ మున్నూరు కాపు యువత కమిటీ ని రాష్ట్ర యువ అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్ వనమాల ప్రవీణ్ కుమార్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ పాటిల్ డోంగ్లి శ్రీనివాస్ పటేల్ రాష్ట్ర కార్యదర్శి, జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బుడాల గంగరాజు పటేల్ ఆధ్వర్యంలో జుక్కల్ మండల మున్నూరు కాపు యువత అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. జుక్కల్ మండల అధ్యక్షునిగా లాడేగాం పెరిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పాకాలి పవన్, ప్రధాన కార్యదర్శిగా లక్షెట్టి శ్రీకాంత్, కోశాధికారీగా కొమ్ము సతీష్, సోషల్ మీడియా కన్వినర్ గా అంకెవార్ నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభ్యులందరూ కలిసి సమిష్టి కృషితో మున్నూరు కాపు ఐక్యతను బలపరుస్తూ మున్నూరు కాపుల ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అస్పత్వార్ వినోద్, లాడేగాం సహాదేవ్, పండరి, పాకలి శ్రీనివాస్ మరియు అస్పత్వార్ అరుణ్ తదితర మున్నూరు కాపు యువత మరియు మున్నూరుకాపు పెద్దలు పాల్గొన్నారు.




## జీవన భృతి కోసం చలో కలెక్టరేట్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా బీడీ కార్మికులకు 4వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని, ఇందులో కామారెడ్డి జిల్లాలో సుమారు 60 వేల మంది, బీడీ కార్మికులు ఉన్నారని. బీడీ కార్మికులకు రోజు సగం పని నెలలో బీడీ ఫ్యాక్టరీలు నాలుగు రోజుల నుండి పది రోజుల లోపు గానే పని దినాలు ఇస్తున్నారు అన్నారు.ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ 600 నుండి 1000 రూపాయల లోపు గానే వస్తుంది ఈ పరిస్థితులలో 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయూత పథకం ద్వారా 4000 రూపాయలకు పెంచి ఇస్తామని కొత్తగా దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు ఆంక్షలు లేకుండా జీవన భృతి పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చింద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఎన్నికల హామీని అమలు చేయకపోవడం బీడీ కార్మికులను నిరాశపరిచిం దన్నారు. ఈ ఊరేగింపులో ధర్నాలు పెద్ద ఎత్తున బీడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల వీడియో వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎం వెంకట్ జిల్లాఅధ్యక్షులు డిరాజేశ్వర్,జాయింట్ సెక్రటరీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత దినోత్సవం

పిట్లం,డిసెంబర్22,(జనం సాక్షి)
గణిత శాస్త్రవేత్త శ్రీరామనుజన్ జన్మదినం పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని చిన్న కొడప్గల్ పాఠశాలలో గణిత ప్రదర్శనను ఏర్పాటు చేశారు.రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని గణిత ఉత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస,వ్యాస రచన పోటీలు,గణిత ప్రదర్శన,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్, కిష్టయ్య,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్లు పట్టివేత..

**నగదు ఫోన్లు బైకులు స్వాధీనం**

ముస్తాబాద్ డిసెంబర్ 21 (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామ శివార్లలో శుక్రవారం ఎస్ఐ సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల్ని పట్టుకున్నారు. నగదు రూ. 9470, మొబైల్ ఫోన్లు 5, ద్విచక్ర వాహనాలు మూడింటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (జనం సాక్షి)
రక్త దానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఉద్యోగుల మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదానం తో మరొకరికి అత్యవసర సమయంలో ప్రాణదానం చేసిన వారమవుతామనీ అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రతీ ఆరు మాసాలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ లో రక్తాన్ని నిలువ చేయడం జరుగుతుందని, అత్యవసర సమయంలో వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయశాఖ ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొంటున్నారని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తెలిపారు. సుమారు 60 యూనిట్ల రక్తం సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, టీ.ఎన్.జి. ఒ.అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ, పలుశాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్లో అడ్వకేట్ భూమా రవిగౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 21 జనం సాక్షి
మండలంలోని తాండూరు గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ లైన్స్ క్లబ్ మరియు మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేయగా ఆశేష స్పందన లభించింది.తాండూరు గ్రామానికి చెందిన అడ్వకేట్ భూమా రవిగౌడ్ ఆహ్వానం మేరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున గ్రామస్తులు యువకులు విజయవంతం చేశారు.సుమారు 250 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని అడ్వకేట్ రవి గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,జిల్లా లీగల్ సెల్ అథారిటీ మెంబర్ మోహన్ రావు,మాజీ ఎంపీపీ గుడ్డివెంకన్ని సంజీవులు,అక్కంపల్లి తాండూర్ గ్రామల అధ్యక్షులు చింటూ,హైమద్, సొసైటీ డైరెక్టర్ మాదాస్ నందు, సంగయ్య,సీనియర్ నాయకులు బోరంచ సాయిలు,దుర్గం సాయిలు,సన్నీ, ఆగమయ్య,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మంగలి సత్యనారాయణ, మెగా వైద్య శిబిరం కోఆర్డినేటర్ యువ నాయకులు కర్రెల మధు తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ తో అధిక లాభాలు

- సులువైన పద్ధతితో వరి విత్తన విధానం..
- పెట్టుబడి తక్కువ ఎకరానికి 10 కిలోల విత్తనాలు..







రాయికల్ డిసెంబర్ 21(జనం సాక్షి):
కూలీల కొరత, పెట్టుబడి తగ్గించడంపై అన్నదాతలు దృష్టి పెట్టారు. ఇందులో భాగంగానే డ్రమ్ సీడర్ విధానంతో వరి విత్త పద్ధతిని అమలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీతో రైతులు కూడా యాంత్రికరణ వ్యవసాయానికి ముందుకు వస్తున్నారు. సులువైన పద్ధతిలో పంటలు సాగు చేస్తున్నారు. డ్రమ్ సీడ్ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో రైతులు అధిక లాభాలు పొందుతున్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు అల్లిపూర్ గ్రామానికి చెందిన ఎర్రవేణి వెంకటేష్ అనే రైతు ప్రతి ఏటా ఆధునిక డ్రమ్ సీడర్ పద్ధతితో వరి నాట్లు వేస్తున్నాడు. ఎర్ర వేణి వెంకటేష్ మాట్లాడుతూ సాధారణంగా ఎకరం పొలంలో వరి నాట్లు వెయ్యాలంటే 25 కిలోల విత్తనాలు నారు పోయాల్సి ఉంటుంది. నాట్లు కోసం పది మంది కూలీల వరకు ఆవసం ఉంటుంది. కానీ డ్రమ్ లీడర్ పద్ధతి ద్వారా నారు పోయాల్సిన అవసరం లేదు. ఎకరం పొలానికి 8 నుంచి 10 కిలోల విత్తనాలు మాత్రమే అవసరం అవుతాయి.

**(విత్తనాలు విత్తుకునే పద్ధతి)**

వరి విత్తనాలను ఒక్కరోజు నాన పెట్టి మొలకలు రాకుండా చూసుకోవాలి. డ్రమ్స్ నుంచి విత్తనాలు బయటకు రావాలంటే మొలకలు రానివ్వకూడదు. సిద్ధం చేసిన మడులల్లో కూలీలు అవసరం లేకుండానే డ్రమ్స్ ల్లో పోసేందుకు మోతాదు కోసం ఓ డబ్బాతో నాన బెట్టిన వరి విత్తనాలను పోసుకోవాలి. వరుస క్రమంలో డ్రమ్ ను పొలంలో తిప్పడం ద్వారా డ్రమ్ కు ఉన్న రంధ్రాల ద్వారా వరుస క్రమంలో మొలకలు పొలంలో పడతాయి. వారం రోజుల వరకు వరి మొలకల బయటకు వస్తాయి. డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా వరి పంటను సాగు చేయడంలో మొలకలు దూరంగా పెరగడంతో కలుపు తక్కువగా వస్తుంది.

పంట కూడా 20 నుంచి 30 రోజుల ముందు రావడంతో పాటు దిగుబడి కూడా 10 బస్తాల వరకు ఎక్కువ వస్తుందని రైతు పేర్కొన్నారు.

(రెండేండ్లుగా డ్రమ్ సీడర్ పద్ధతితో సాగు చేస్తున్న)

రెండేండ్లుగా డ్రమ్ సీడర్ పద్ధతో మరి సాగు చేస్తున్న.. నాటు సమయంలో కూలీల కొరత అధికంగా ఉంటుంది. డ్రమ్ సీటర్ పద్ధతి ద్వారా సాగు చేసుకోవాలని సూచించారు. మొదట నేను డ్రమ్ సీడర్ పద్ధతికి ఇష్టపడలే ఒక్క సంవత్సరం ఈ పద్ధతి ద్వారా వరి సాగు చేశాను. కూలీల కొరత తగ్గి, తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చింది. 15, నుంచి 20వేల వరకు ఖర్చులు కూడా తగ్గింది.

**అల్లిపూర్ గ్రామ రైతు ఎర్రవేణి వెంకటేష్.**



# మెగా హెల్త్ క్యాంప్..

గంభీరావుపేట డిసెంబర్ 21 (జనం సాక్షి):
గంభీరావుపేట మండ కేంద్రంలోని , సోమవారం రోజు నాడు లింగన్నపేట తండా సేవలాల్, జగదాంబ దేవాలయం దగ్గర గౌరవ నీయులు అఖిల్ మహజన్ , రాజన్న సిరిసిల్ల ఎస్పీ గారి ఆదేశాలతో మెగా మెడికల్ క్యాంప్, నిర్వహించబడుతుందని, మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిష్ణాతులైన వైద్య, బృందం వారిచే వైద్యం పొందగలరని, ఉచిత మందులు, రోగ నిర్ధారణ, పరీక్షలు, కార్డియోలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిసియన్, ఆప్తలమలోజిస్ట్, పీడియత్రిషియన్ మరియు గైనకాలజిస్ట్ వంటి నిపుణుల బృందం విచేస్తున్నందున మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ తెలిపారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ పార్టీ



గంభీరావుపేట డిసెంబర్ 21 (జనం సాక్షి):
గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎం పి పి ఎస్ ప్రాథమిక పాఠశాలలో, శనివారం రోజు ప్రధానోపాధ్యాయురాలు బి చంద్రకళ ఆధ్వర్యంలో, ఫుడ్ ఫెస్టివల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. దాదాపు 150 రకాల ఆహార పదార్థాలు, స్వయంగా పిల్లలేవండి వంటకాలను ప్రదర్శించారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలు వండి పెట్టాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యమైన ఆహారం తింటే పిల్లలు ఆరోగ్యం బాగుంటుందని చెప్పుకొచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, జడ్ పీ హ ఎస్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు, బి చంద్రకళ, ఉపాధ్యాయులు, సుజాత, రాజు, రమ్య, స్వరూప, మీనా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్వాస మీద ధ్యాసే ధ్యానం

రాయికల్ డిసెంబర్ 21(జనం సాక్షి):
అలసిన మనసు కన్నా ప్రశాంతత ఉన్న మనసు చురుకుగా పని చేస్తుందని ఓషో ధ్యాన మగ్నో అన్నారు.శనివారం రోజున రాయికల్ మండలంలోని ఇటిక్యాల శివారులో గల నివేదిత కృష్ణారావు పిరమిడ్ క్షేత్రంలో ఓషో ధ్యాన మాగ్నో ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా ఓషో ధ్యాన పద్ధతులను పరిచయం చేస్తూ ఒకరోజు ధ్యాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్యాన శిక్షకులు మాగ్నో మాట్లాడుతూ... ప్రతిరోజు కొన్ని నిమిషాలైనా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తే అది మనం కోరుకున్న విధంగా మనల్ని మనం మలుచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.రోజులో అరగంట పాటైన ధ్యానం చేయడం శ్రేయస్కరమన్నారు.శ్వాస మీద ధ్యాసే ధ్యానమని, ధ్యానం చేయడం ద్వారానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు.ధ్యానం వ్యక్తిగత వికాసానికి తోడ్పడే ఏకైక సాధనమని ఓషో ధ్యానపద్ధతులు ఇందుకు తోడ్పడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి,అనుపురం నాగేశ్వర్ గౌడ్,మండలోజు శ్రీనివాస్,రొట్టె శ్రీధర్, గ్రామ యువకులు మహేష్, మార్గం శ్రీనివాస్ మరిపల్లి వంశీ గౌడ్, సురకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# మంచి ఆహారంతోనే ఆరోగ్యం

## మండల పంచాయతీ అధికారి సుష్మ..

రాయికల్ డిసెంబర్ (జనంసాక్షి):
రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా నిర్వహించిన తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి సుష్మ మరియు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీవో సుష్మ మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలకు మంచి ఆహారం అందించటం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. ఎంఈవో రాఘవులు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు వారినిఅభినందించారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన పలు వంటకాలను పరిశీలించి ఉత్తమ వంటకాలు తయారు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్ పర్సన్ బొప్పారపు మానస, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు వనిత, పద్మ , మహిళా సంఘ సభ్యులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

రాయికల్ డిసెంబర్ 21(జనం సాక్షి):
ప్రాథమిక పాఠశాల వీరాపూర్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కన్నవేణి మల్లారెడ్డి వారి కుమారుడు రిషిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా తాను పనిచేస్తున్న వీరాపూర్ ప్రాథమిక పాఠశాలకు %=ూ%.10000/- విలువ గల ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ బహూకరించారు. కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు పాట్లవ హైస్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భోగ రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గ్రామ మాజీ సర్పంచ్ చిన్న మల్లయ్య మాజీ ఎంపీటీసీ కిషన్ రావు స్వామి రెడ్డి లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

వీణవంక డిసెంబర్ 21 (జనంసాక్షి)
వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.జన్మదిన వేడుకలు నిర్వహించారు. వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మూసి పట్ల తిరుపతి రెడ్డి,మాడ సాధవ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ ఇంకా మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి,మాడ సాధవ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,రాయిశెట్టి శ్రీనివాస్,నాగిడి సంజీవ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,రాంపల్లి రాములు,వడ్డేపల్లి భూమయ్య, భానుచందర్,తాళ్లపల్లి మహేష్,శరత్ రెడ్డి,గెల్లు కొమురయ్య,ఎండి యాసీన్,కర్ర కొండల



రెడ్డి,సంపత్ రెడ్డి,తిరుపతి గౌడ్,నీల శ్రీకాంత్, పర్లపల్లి తిరుపతి,ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు..గృహిణులు.. ఉద్యోగులకు ఆటలపోటీలు..

గోదావరిఖని, జనంసాక్షి:

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళలు..గృహిణులకు,ఉద్యోగులకు వివిధ రకాల ఆటలపోటీలు శనివారం నిర్వహించారు.ఆటలపోటీలలో బాల్ ఇన్ ద బాస్కెట్, బాంబ్ ఇన్ ది సిటీ, లెమన్ స్పూన్ రన్, గ్లాస్ పిరమిడ్, పిల్లలు యువతులకు..మహిళలకు రన్నింగ్ రేస్ బెలూన్ బ్లాస్ట్, తదితర పోటీలు నిర్వహించారు.ఎంపికయిన వారికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమమానికి ఆర్జీ.1సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఎంపికయిన పిల్లలకు సింగరేణి ఆవిర్భావ ప్రదాన వేడుకలో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో సేవా సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి బీనసింగ్, చిలుక లక్ష్మి,స్పోర్ట్ సూపర్‌వైజర్ రమేష్, కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 'ఖని' ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ..

గోదావరిఖని, జనంసాక్షి:

వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఏసిపి కార్యాలయాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా ఏసిపి కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు.అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై,గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రమేష్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ..ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయంతో మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలన్నారు.చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని, ముందస్తు నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తనీఖీలో పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని 2-టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, మంథని సీఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.




## కమిషనరేట్‌లో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం..

**- ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి..**

**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్..**




గోదావరిఖని, జనంసాక్షి:

డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలింటీర్స్ రామ్‌మోహన్ బండా, ఓంప్రకాష్ నిర్వహించిన మెడిటేషన్‌లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ యోగా అనేది మన ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఆధ్యాత్మిక..భౌతిక అభ్యాసమన్నారు.ఈ ఆధునిక కాలంలో ధ్యానం, యోగ విశ్వ వ్యాప్తమవుతున్నందుకు సంతోషంగా ఉంది అన్నారు. నిత్య ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ విధులలో ప్రతి రోజు ఉంటూ చాలా రకాల ఒత్తిడికి, మానసిక, శారీరకంగా అలిసిపోతుంటారు. ఆరోగ్యం పైన శ్రద్ద వహించక అనారోగ్యాలకు గురి అవుతుంటారు కావున ధ్యానం, ప్రాణాయామం, సుదర్శన క్రియ యోగా చాలా ముఖ్యమైనవి. ఇవి అన్ని రకాల ఒత్తిడి, బాధలను తొలిగిస్తాయి. ఫలితంగా, పని చేస్తున్నప్పుడు మీకు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా తాజాగా ఉన్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. మన దైనందిన జీవితం ఆనందకరంగా, ప్రశాంతంగా మార్చుకోవడానికి యోగా, ధ్యానం మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీర్లు ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి ఎప్పుడు చేయాలి నియమ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏట శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్రసేనరెడ్డి, ఆర్ఎస్ఐ అనిల్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలింటీర్స్ రామ్‌మోహన్ బండా, ఓంప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.



## వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ బియ్యం పంపిణీ..

రామగుండం, జనంసాక్షి:

అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన దూడం రాదమ్మ అనారోగ్యంతో అకాల మరణం పొందింది. ఈ నేపథ్యంలో శుక్రవారం విహెచ్‌ఆర్ పౌండేషన్ నిర్వాహకులు, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తిరుమల్. తిరుపతి.బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొండ సురేష్. పోయిల రవి. గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మరాజుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి రూ.36 వేలు ఆర్థిక సాయం..

గోదావరిఖని, జనంసాక్షి:



రామగుండం నియోజకవర్గ పరిధిలోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థి మేకల డార్విన్‌కు గడచిన రెండు సంవత్సరాల కాలంగా ప్రతి సంవత్సరం ఖర్చుల నిమిత్తం రూ.36 వేలను వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నారు.ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఫౌండేషన్ ఫౌండర్ వాళ్ల హరీష్‌రెడ్డి కుమారుని జన్మదినం సందర్భంగా డార్విన్‌కు ఆ మొత్తాన్ని హరీష్‌రెడ్డి తండ్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యాళ్ళ రామిరెడ్డి అందించారు. అలాగే అమెరికా నుండి హరీష్ రెడ్డి స్పందిస్తూ మూడు సంవత్సరాల వైద్య విద్యను పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలో అడుగు పెడుతున్న డార్విన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో విజయవంతంగా తన వైద్య విద్యను పూర్తి చేసి పుట్టిన ప్రాంతానికి, పేద ప్రజలకు మంచి వైద్యాన్ని అందించే విధంగా ముందుకెళ్లాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా డార్విన్ మాట్లాడుతూ ఎంతో పేదరికంలో ఉన్న నేను వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్‌రెడ్డి సహకారంతో ఈ మూడు సంవత్సరాల ఎంబీబీఎస్ విద్యను నిరాటంకంగా, పూర్తి చేశానని, భవిష్యత్తులో మంచి డాక్టర్‌గా రాణించి హరీష్‌రెడ్డికి, అలాగే రామగుండం ప్రాంతానికి మంచి పేరు తీసుకొస్తానని ఆయన పేర్కొన్నారు.



## సెయింట్ క్లయర్‌లో క్రిస్మస్ వేడుకలు..

గోదావరిఖని, జనంసాక్షి:

ప్రేమ..దయతో నిండిన హృదయం.. చురుకైన తెలివి తేటలతో పనిచేసే బ్రెయిన్ సమన్వయంలో పనిచేస్తే దేహానికి, దేశానికి గొప్పతనం, భవిష్యత్ బంగారుమయం అని బినోమ్‌జోస్ అన్నోరు. సెయింట్ క్లయర్ హైస్కూల్‌లో శనివారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను, పాఠశాలను అభినందించ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.డామ్నిక్ మాట్లాడ్డుతూ పరస్పర సంబంధాలు, మానవతా విలువలు..ప్రేమ..ఐక్యతలను పెంచడానికి దైవకుమారుడు దివి నుంచి భువికి దిగి వచ్చాడని, ప్రేమతో ఆనందంగా ఉండాలని అన్నారు.సెయింట్ క్లయర్ చిన్నారులు ప్రార్థన గీతాలు. క్రిస్మస్ నృత్యాలు, నాటికలతో పాఠశాల ప్రాంగణం సందడి చేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సెంట్రాక్లాస్‌లో పాఠశాలలో ఆనందోత్సాహలులో క్రిస్మస్ సందడి సాగింది.సెయింట్ క్లయర్ కె.జి. చిన్నారులు చేసిన క్రిస్మస్ నాటిక, అందిరిని ఆకట్టుకున్నది.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల పాదయాత్ర

వేములవాడ డిసెంబర్ 21 (జనంసాక్షి) :

సమగ్ర శిక్ష దీక్ష శనివారం 12వ రోజుకు చేరుకుంది. దీక్షలో భాగంగా శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వేములవాడ నంది కమాన్ నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర చేశారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ అమలయ్యేలా చూడాలని ఈ సందర్భంగా వారు రాజన్నను వేడుకున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కి తమ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఇచ్చిన హామీలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.





## పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించిన ఎంపీడీవో

వేములవాడ గ్రామీణం, డిసెంబర్ 21 (జనంసాక్షి) :
వేములవాడ గ్రామీణ మండలం హనుమాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ టీచర్ విద్యార్థులచే తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించగా గ్రామీణ ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల తెలంగాణ వంటకాలను ఈ ప్రదర్శనలో ఉంచి ఆయా ఆహారాల్లోని పోషక విలువల గురించి తెలియజేశారు. అనంతరం పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్ సమావేశంలో హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యున్నత విద్యార్హతలు కలిగిన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల గణితశాస్త్ర ఎగ్జిబిట్ ను ప్రదర్శించారు. పాఠశాలలో గణిత రంగోలి,క్విజ్ కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాడికల్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



శంకరపట్నం డిసెంబర్ 21 జనం సాక్షి:
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులందరూ తెలంగాణలో ప్రాచుర్యంలో ఉన్న అనేక రకాల వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో వివిధ పోషకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవం

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 21 (జనం సాక్షి)
ఈనెల 22న జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ లో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు హెచ్ఎం గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు రామానుజన్ గణితానికి చేసిన సేవలను, ప్రాముఖ్యతను వివరించి రామానుజన్ నంబర్ ఆకృతిలో విద్యార్థులను కూర్చోబెట్టి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, నందిని, సౌమ్య, కరుణ, చందన తదితరులు పాల్గొన్నారు.



# ప్యారడైజ్ - సెయింట్ జార్జ్ (సిబీఏస్ఈ) లో ఘనంగా ముందస్తు జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 20 (జనంసాక్షి)
కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సిబీఏస్ఈ), పారడైజ్ విద్యా సంస్థలలో రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, అకాడమిక్ సి.ఇ.ఓ. ఉమకంత్, ప్రిన్సిపల్స్ భార్గవ్, వసంత, నిరంజన్, వైస్ ప్రిన్సిపల్ మధు, గణిత శాస్త్ర బృందం జ్యోతి ప్రజ్వలన చేసి రామానుజన్ పటానికి పూల మాల వేసి గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు గణిత శాస్త్రం పైన ఉపన్యాసాలు, నాటక ప్రదర్శన, నృత్యాలతో అలరించి తదుపరి వారు తయారు చేసిన ప్రాజెక్ట్స్ ని (రామానుజన్ జ్యామెట్రీ, డైనమిక్ సిస్టమ్స్ , కషివరాస్ క్రిస్టల్స్, గేమ్ థియరీ వంటివి) ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్రం పైన ప్రాజెక్టు చాలా అద్భుతంగా తయారు చేసి



రామానుజన్ ను తలపించారని, గణిత శాస్త్ర అధ్యాపక బృందాన్ని అభినందించారు. తదుపరి గత సోమవారం(16/12/2024) రోజున నిర్వహించినటువంటి రామానుజన్ టెస్ట్ ఫలితాలు విడుదల చేసి ప్రథమ, ద్వితీయ %ు% తృతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

రామగిరి, డిసెంబర్ 21(జనంసాక్షి) :
మంగళవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనం వద్ద ఉదయం 10:00 నుండి 01:00 వరకు కంటి పరీక్షలు నిర్వహించబడును. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరం ఉన్నవారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకు వెళ్లి ఉచితంగా ప్రయాణ సౌకర్యం మరియు భోజనం, వసతి కల్పించి కంటి ఆపరేషన్ చేయించి కళ్ళ అద్దాలు ఇవ్వబడునని తెలిపారు. శిబిరంకు వచ్చేటప్పుడు మీ యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని వచ్చి ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రచార కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం క్లబ్ అధ్యక్షులు మోలుమురు శ్రీనివాస్, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి కోరారు. మరిన్ని వివరాలకు ప్రోగ్రాం ఇంఛార్జి లయన్ గుండ శ్రీనివాస్ 9000135869 ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సి ఐ ఎస్ ఎఫ్ కానిస్టేబుల్ కు ఘనంగా సన్మానం

బోయిన్ పల్లి డిసెంబర్ 21(జనం సాక్షి)
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మిర్యాల సందీప్ రెడ్డికి సి ఐ ఎస్ ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చిన సందర్భంగా సందీప్ రెడ్డిని అతని తల్లిదండ్రులను రెడ్డిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మిరియాల సాకేత్ రెడ్డి, క్యాషియర్ గోదాల మనోహర్ రెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, ఆముదాల రాజిరెడ్డి, గోగురి తిరుపతిరెడ్డి, వంచ కనకా రెడ్డి, ఆముదాల రాఘవరెడ్డి, వంచ వీరారెడ్డి,గోగురి దామోదర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 21 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికలను అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక జాతీయ అధ్యక్షులు జూకంటి జగన్నాథం,రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో డిసెంబర్ 28, 29, 30 తేదీలలో మూడు రోజులపాటు జరుగుతున్నాయని,ఈ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పాకాల శంకర్ గౌడ్,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పర్కాల రవీందర్, జంగిటి రాజు,ఉపాధ్యక్షులు గుండమనేని మహేందర్ రావు,కోశాధికారి అంబటి రమేష్,కార్యదర్శులు ఆడెపు శివకుమార్,పాముల స్వామి, పొలాస మల్లేశం, ఎం ఎస్ టి ఎఫ్ నాయకులు సురేష్ జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ

హుజురాబాద్, డిసెంబర్ 21 ( జనం సాక్షి) :
పట్టణంలో ని 26వ వార్డులో శనివారం అభివృద్ధి పనులకు మునిసిపల్ చైర్మన్ రాధిక శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ప్లాన్, నాన్ ప్లాన్ కింద సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర నిర్మాణ అభివృద్ధి పనుల కోసం రూ. ఐదు లక్షలు మంజూరు కాగా.. పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో 26 వ వార్డు అభివృద్ధి సంక్షేమంలో ముందుందని అన్నారు. వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాంబరాజు, వినయ్, వార్డు ప్రజలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (జనం సాక్షి)
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల యందు నేషనల్ మాథమాటిక్స్ డే ను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి , జ్యోతిప్రజ్వలన చేసి,భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలైన మెమోరి గేమ్, సుడోకు, మాథ్స్ మేజ్, క్విజ్, పోస్టర్ ప్రెసెంటేషన్, షార్ట్ ట్రిక్స్ ఇన్ మాథ్స్ లను నిర్వహించి, గెలుపొందిన అధ్యాపకులకు, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉదయిని, గణిత విభాగాధిపతి శ్రీలత, ఫాకల్టీ జి. వనజ, స్టాటిస్టిక్స్ ఫాకల్టీ సుజాత, అఖిల మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత పెరిగే విధంగా చర్యలు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పెంచాలి

### ప్రత్యేకతలు తరగతి గతులు నిర్వహణ



గాంధారి డిసెంబర్ 21 జనం సాక్షి
జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం శనివారం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల లెక్చరర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులతో అనుసంధానమై భోధన చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యార్థుల శ్రేయస్సు, బోధన నాణ్యత, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ప్రణాళికలను రూపొందించడంపై దృష్టి సారించాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులకు సూచించారు.పరీక్షల సమయం దగ్గర పడడంతో ప్రత్యేక తరగతులు నిర్వహణ,ఉత్తీర్ణత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బోధన విద్యా ప్రమాణాలు పెంచాలని ప్రస్తుత విద్యా సంవత్సరంలో సిలబస్ పూర్తి చేయడం ఎలా జరిగిందో నోడల్ అధికారి సమీక్షించారు.లెక్చరర్ల బోధనా విధానాలపై చర్చించి వాటిని మెరుగుపర చడంకోసం సూచనలు చేశారు.విద్యార్థుల పెర్ఫార్మెన్సురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి తల్లిదండ్రులతో నెలవారి సమావేశాలు నిర్వహించాలన్నారు.విద్యార్థుల పాఠశాల మానసిక ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సెలింగ్ సెషన్లు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ గంగారం అధికారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ ఏడాది ఫలితాలను మెరుగుపరచడం కోసం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకుల టీచింగ్ డైరీ, అకాడమిక్ ఆర్గనైజర్, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగారాం తో పాటు అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## చరిత్ర హీనుడిగా నిలిచిన అమిత్ షా..

మల్యాల ప్రతినిధి,డిసెంబర్ 21 (జనం సాక్షి):
రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ నీ అవమాణించడం అంటే మొత్తం దేశ ప్రజలనే అవమానించినట్టు..అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవిలోకి వచ్చిన అమిత్ షా, అదే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ నీ అవమానించి, ఇవాళ చరిత్ర హినూడిగా నిలిచిపోయాడు ,దళిత గిరిజన బీసీ వర్గాల ప్రజలంటే బీజేపీ నాయకులకు ,ఎప్పటికి చిన్న చూపే అని అమిత్ షా వాఖ్యల వళ్ళ అర్థం చేసుకోవచ్చు ,అంబేద్కర్ నీ అవమానించిన అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఇట్టి కార్యక్రమం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో, అంబేద్కర్ గారి విగ్రహం ముందు కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## గోపాల్పేట్ హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



నాగిరెడ్డిపేట,డిసెంబర్ 21 జనం సాక్షి...
మండలంలోని గోపాల్పేట్ హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఆదివారం ఉన్నందున శనివారం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా క్విజ్, పాటలు,ఉపన్యాసాలు,చిలిపి ప్రశ్నలు,లాజికల్ ప్రశ్నలు,గణిత పద్యాలు, గణితం యొక్క విశిష్టత మరియు గణిత పాఠాలపై నృత్యాలు మొదలవు కార్యక్రమాలు విద్యార్థులతో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నలందలో ఘనంగా మ్యాథ్స్ డే సంబరాలు.

ఆర్మూర్, డిసెంబర్ 21 ( జనం సాక్షి):
ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని నలంద హై స్కూల్ లో భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సాగర్, కరెస్పాండంట్ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అతి పిన్న వయసులోనే గణితశాస్త్ర అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.పాఠశాలలో 1వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులు 100 మంది గణితంకు సంబంధించిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించినటువంటి ప్రాజెక్ట్స్ ను తిలకించారు. గణిత ఉపాధ్యాయుల సహకార,సూచనలతో ప్రాజెక్టులను అద్భుతంగా చేశారు.ప్రాజెక్ట్ ప్రదర్శనలలో ప్రతి తరగతి నుంచి మొదటి మూడు అబ్బుర పరిచిన ప్రదర్శనలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ లను పాఠశాల యాజమాన్యం ప్రసాద్,సాగర్ లు అందజేశారు. మాథ్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలకు కారణమైన మాథ్స్ ఉపాధ్యాయులు సతీష్, శివాదత్తు, శ్వేత, నిఖిత, రాజశ్రీలను శాలువా మెమెంటోస్ తో సత్కరించారు.మాథ్స్ డే సెలబ్రేషన్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.






## ఏకశిలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

హుజరాబాద్, డిసెంబర్ 21 (జనం సాక్షి ) :
మండలంలోని తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిలా సీబీఎస్ఈ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు గణిత శాస్త్రం పై ఉన్న మక్కువతో గణిత నమూనాలను రూపొందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత నమూనాలు ప్రదర్శనలో వాటిని పరిశీలించి వాటిలో ఇమిడి ఉన్న సూత్రాలను చిన్నారులు ప్రశ్నిస్తున్న తీరు అందరినీ ఆలోచింపజేశాయి. విద్యార్థులు రూపొందించిన గణిత నమూనాలను అభినందిస్తూ గణిత శాస్త్రంపై రామానుజన్ గారికి ఉన్న ఆసక్తిని జ్ఞానాన్ని ప్రశంసిస్తూ విద్యార్థులు ఇలాంటి స్ఫూర్తిని కలిగి ఉండాలని తెలియజేస్తూ ప్రదర్శనలో విద్యార్థులలో దాగివున్న శాస్త్రీయ నైపుణ్యాలను వెలికి తీశాయని తెలుపుతూ పాఠశాలలో పనిచేసే గణిత ఉపాధ్యాయుల అందరినీ అభినందించారు. ఉత్తమ గణిత నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిదురాల దినేష్ రెడ్డి గారు, వైస్ ప్రిన్సిపాల్ దూడల నరేష్ గారు, స్టాఫ్ ఇంచార్జ్ శరత్ బాబు గారు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

### జిల్లా ఉన్నత పాఠశాలలోడి ఈ ఓ రాజు



అందరి డిసెంబర్ 21 జనం సాక్షి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి మండల్ పోతంగల్ కాలనీ లో 175 విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేసిన జిల్లా విద్యాధికారి,డీఈవో రాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఐ ఎఫ్ పి ,ప్రొజెక్టర్ ఉపయోగించుకొని చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని, నైతి నైతిక విలువలు పెంపొందించుకోవాలని, విద్యార్థులకు సూచించారు..ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీహరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గన్నమనేని రంగారావు, సెక్టోరిల్ ఆఫీసర్ వేణు శర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత దినోత్సవం సందర్భంగా గణిత ప్రదర్శన

పెద్ద కొడప్గల్ డిసెంబర్ 21 (జనం సాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ప్రదర్శనను తిలకించి విద్యార్థులను మెచ్చుకున్నారు. తదనంతరం గణిత దినోత్సవం,1729 ప్రాముఖ్యతను వివరించారు. గణిత శాస్త్ర అభివృద్ధికి కృషి చేసిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.



